



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 211 | శుక్రవారం 23 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## లోయలో పడిన ఆర్మీ వాహనం..

- 10 మంది సైనికులు మృతి
- జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం
- గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

2లో





## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

- ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టుల ఏరివేత ముమ్మరం
- సారండా అడవుల్లో భద్రతా దళాల వేట
- 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం

2లో



## ఉపాధి చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యమవ్వాలి

- విబి-జిఆర్ఎఎంజికి వ్యతిరేకంగా పార్లమెంట్‌లో పోరాడతాం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:




కేంద్ర ప్రభుత్వం ఇటీవలి తీసుకొచ్చిన విబి-జిఆర్ఎఎంజి చట్టానికి వ్యతిరేకంగా, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పేదలంతా ఐక్యంగా పోరాడాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. "మూడు నల్ల వ్యవసాయ చట్టాలను" తీసుకువరావడం, 'ఎంజిఎన్ఆర్ఇజిఎ'ను రద్దు చేయడం మోడీ ప్రభుత్వ లక్ష్యాలని ఆయన అన్నారు. విబి-జిఆర్ఎఎంజి చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని, దాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని ఆయన కోరారు. గురువారం నాడిక్కడ జవహర్ భవన్‌లో నిర్వహించిన ఎంజిఎన్ఆర్ఇజిఎ కార్మికుల జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఇజిఎ భావన పేదలకు హక్కులు కల్పించడమేనన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని రాహుల్ విమర్శించారు.

- మిగతా 2లో..

## దావోస్ పర్యటన ఫలప్రదం... బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి

- సీఎం చంద్రబాబు
- దావోస్ పర్యటనతో ఏపీ బ్రాండింగ్ పెరిగిందన్న చంద్రబాబు
- పలువురు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో సమావేశం
- భారత్‌లో పెట్టుబడులపై పెరిగిన ఆసక్తి అని వెల్లడి
- రాష్ట్రంలో కీలక ప్రాజెక్టుల పురోగతిపై చర్చలు

అమరావతి- సూర్య వాస్తవం:




దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తన పర్యటన విజయవంతమైందని, ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటనను ముగించుకుని గురువారం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. మారుతున్న ప్రపంచ పారిశ్రామిక రంగంలోని ధోరణులను, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక దిగ్గజాల దృక్పథాలను అర్థం చేసుకోవడానికి ప్రపంచ ఆర్థిక వేదిక ఒక బలమైన వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గత మూడు రోజులుగా జరిగిన వివిధ సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, పర్యాటకం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధించిన విజయాలను, ప్రగతిని సమర్థవంతంగా ప్రపంచానికి తెలియజేశామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రపంచ కార్పొరేట్ దిగ్గజాలు భారత్‌పై అధిక ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి కార్యాలయం (జమీా) ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో ఉన్న యువశక్తి, సమర్థవంతమైన నాయకత్వం, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాల కారణంగా అన్ని రంగాల్లోనూ కంపెనీల స్థాపనకు అవకాశాలు గణనీయంగా పెరిగాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ సానుకూల వాతావరణాన్ని అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్?కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా

- మిగతా 2లో..

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

- జగన్ స్పష్టీకరణ
- ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్
- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్



2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## 2035 నాటికి ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపే లక్ష్యం

- దావోస్‌లో మంత్రి నారా లోకేశ్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకెళుతున్న ఏపీ
- గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు అమలు చేసినట్టు వెల్లడి
- ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేశ్



అమరావతి- సూర్య వాస్తవం:

ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానంలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నామని, పెట్టుబడులను వారాల వ్యవధిలోనే కార్యరూపంలోకి తెచ్చేలా 2035 నాటికి రాష్ట్రాన్ని 'డే-జీరో రెడీ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నమ్మకం, వేగం అనే రెండు అంశాలు ఏపీని కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన 'ద ఫాస్ట్ లేన్: ఇన్వెస్టింగ్ ఎట్ ది స్పీడ్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం. ఇదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యతను ఇస్తోంది. దీనికోసం రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి ప్రతినెలా సమావేశమై ప్రాజెక్టుల పురోగతిని సమీ క్షించడంతో పాటు, అంతర్గత సమస్యలను పరిష్కరిస్తోంది. భూమి,

- మిగతా 2లో..



## రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్‌కు రేవంత్ ఆహ్వానం
- మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం

అమరావతి- సూర్య వాస్తవం:

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, ప్రగతి ప్రణాళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన

- మిగతా 7లో..

# లోయలో పడిన ఆర్మీ వాహనం..

**జమ్మూకశ్మీర్ – సూర్య వాస్తవం:**
జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.

# ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు

**ఝార్ఖండ్– సూర్య వాస్తవం:**
ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్‌భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్‌భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిర్మూలన చర్యలను ముమ్మరం చేశాయి. ఝార్ఖండ్?లో జరిగిన ఈ తాజా ఎన్‌కౌంటర్‌ను కూడా ఈ ఆపరేషన్లలో భాగంగానే అధికారులు చూస్తున్నారు. మృతుల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ ఘటనతో మావోయిస్టుల ఏరివేత దిశగా మరో కీలక ముందడుగు పడినట్లయిందని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఉపాధి చట్టం పరిరక్షణకు
# పేదలంతా ఐక్యమవ్వాలి

(మొదటిపేజీ తయివాయి)
పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బిజెపి, మోడీ లక్ష్యమన్నారు. "అవసరమైన వారికి పని కల్పించాలనేది ఆలోచన. ఈ పథకాన్ని ప్రభుత్వంలోని మూడవ అంచె పంచాయతీ రాజ్‌తో అమలు చేయాలి. హక్కులు అనే పదం ముఖ్యమైనది. పేదలందరికీ ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎ కింద పని చేసే హక్కు ఉంది. ప్రధాని మోడీ, బిజెపి ఆ భావనను పూర్తి రద్దు చేయాలని కోరుకుంటున్నాయి" అని రాహుల్ విమర్శించారు. "కొన్ని కాలం క్రితం మోడీ, బిజెపి మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారు. ఆ చట్టాలతో రైతులపై దాడి చేశారు. ఇప్పుడు కొత్త చట్టంతో వ్యవసాయ కార్మికులపై దాడి చేస్తున్నారు. అయితే అప్పుడు రైతులు, కార్మికులు అందరూ ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఆ నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నారు. వారు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చినప్పుడు రైతులతో కలిసి వ్యవసాయ కార్మికులు, కార్మికులు కూడా పోరాడారు" అని ఆయన గుర్తు చేశారు. కొత్త చట్టంతో, బిజెపి పాలిత ప్రభుత్వాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత లభిస్తుందని, కేంద్రం పని, నిధుల కేటాయింపును నిర్ణయిస్తుందన్నారు. గతంలో కార్మికులు పొందే వాటిని, ఇప్పుడు కాంట్రాక్టర్లు, బ్యూరోక్రసీకి ఇచ్చారని విమర్శించారు. "వారు (బిజెపి) ఆస్తులు కొంతమంది చేతుల్లో ఉండాలని కోరుకుంటున్నారు. తద్వారా పేద ప్రజలు అదానీ-అంబానీపై ఆధారపడతారు. అదే వారి భారతదేశ నమూనా" అని రాహుల్ గాంధీ విమర్శించారు.
నిరంకుశ భారతదేశాన్ని వారు కోరుకుంటున్నారని, రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బిజెపి అనుకుంటోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు భావనను అంతం చేయడమే బిజెపి ఆలోచన అని విమర్శించారు. విబి-జిఆర్‌ఎంజి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎను హక్కుల ఆధారిత చట్టంగా దాని అసలు రూపంలో పునరుద్ధరించాలని, పని చేసే హక్కు, పంచాయతీల అధికారాలపై దాడి ఆపాలని డిమాండ్? చేశారు. పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్?ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుపుతోందని ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బడ్జెట్? సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)
చర్చలు జరిపారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు. అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దావోస్ పర్యటన ఫలప్రదం...
# బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి

(మొదటిపేజీ తరువాయి)
తన పర్యటన సాగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ పురోగతి, అమరావతిలో ప్రతిపాదిత క్వాంటం వ్యాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సౌర విద్యుత్ ప్రాజెక్టులపై ఫలవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సాంకేతిక, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నాలుగు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత చురుకుగా పాల్గొన్నారు. ఆయన మొత్తం 36కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో మూడు కీలక సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక వేదిక ప్రాంగణంలో 16 మంది ప్రపంచ స్థాయి పారిశ్రామిక దిగ్గజాలతో ముఖాముఖి సమావేశమయ్యారు. అలాగే, తొమ్మిదికి పైగా సెషన్లు, ఇతర సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడంలో



దోహదపడతాయని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింతగా ప్రచారం చేసేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ విధానాల ప్రభావాన్ని అంచనా వేయడంలో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కీలకపాత్ర పోషించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తన పర్యటన సందర్భంగా, యూరప్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులతో ప్రత్యేకంగా సమావేశమై వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు. దావోస్ సదస్సు వేదికగా పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచానికి వివరించారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపజేయడమే కాకుండా, భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**క్యాప్ జెమిని సీఈఓతో నారా లోకేశ్ భేటీ**
క్యాప్ జెమిని సీఈవో ఐమన్ ఎజ్జట్?తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ, వర్టికల్ బీపీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ యూనివర్సిటీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలిసి పనిచేయాల్సిందిగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనపై. క్యాప్ జెమిని సీఈవో సానుకూలంగా స్పందించారు. భారత్ లో ఏఐ, క్లౌడ్-రెడీ వర్క్‌ఫోర్స్ కోసం 45 వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇది త్వరలో కార్యరూపం

## 2035 నాటికి ఏపీ
# 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)
యుటిలిటీస్, పర్యావరణ అనుమతుల వంటి అంశాల్లో వరుస అనుమతులకు బదులుగా ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులు ప్రారంభించే సమయాన్ని గణనీయంగా తగ్గించాం" అని వివరించారు.

**'డే-జీరో రెడీ స్టేట్' అంటే...!**
2035 నాటికి ఆంధ్రప్రదేశ్?ను 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందేలా చేయడమే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అంటే, పెట్టుబడి నిర్ణయం తీసుకున్న కొన్ని వారాల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా, పటిష్టమైన వ్యవస్థ ఆధారంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యాన్ని ముందుగానే గుర్తించి, అవరోధాలను తొలగిస్తున్నామని వివరించారు.

**నిబంధనల సరళీకరణ**
పరిపాలనలో వేగాన్ని పెంచేందుకు డీ-రెగ్యులేషన్ డ్రైవ్?లో భాగంగా గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, డీ-క్రిమినలైజేషన్ దిశగా మరిన్ని చర్యలు తీసుకోనున్నామని వెల్లడించారు. తాము రిస్క్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్?వర్క్?ను అనుసరిస్తున్నామని, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇస్తూ, అధిక ప్రభావం చూపే ప్రాజెక్టుల విషయంలో లోతైన పరిశీలన చేస్తున్నామని చెప్పారు. ఇది సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ఎంఎస్‌ఎంఈ ఆధారిత వృద్ధి**
రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని కొన్ని నగరాలకే పరిమితం చేయకుండా, అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి జిల్లాలో ఎంఎస్‌ఎంఈ ఆధారిత వృద్ధి ద్వారా ఉద్యోగాలు, ఆదాయం, సంపద సమానంగా పంపిణీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పార్కును స్థానిక వనరుల ఆధారంగా, అగ్రో-ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల కోసం ప్రత్యేక క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇది వలసలను తగ్గించడంతో పాటు, పెద్ద పరిశ్రమలకు సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడమే ఏపీ ప్రత్యేకత అని లోకేశ్ అన్నారు. విధానాల స్థిరత్వం, సంస్థల విశ్వసనీయతతో పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. నమ్మకం, వేగం రెండూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పోటీ వాతావరణంలో ఒక ప్రత్యేక పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెర్నీ సీనియర్ పార్టనర్ సుకేతు గాంధీ, గూగుల్ ఏసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, కాగ్నిజెంట్ గ్లోబల్ సీఎఫ? జతిన్ దలాల్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష హోదా ఇస్తేనే
# అసెంబ్లీకి వస్తా

- జగన్ స్పష్టీకరణ - ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని స్పష్టం చేసిన జగన్
- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు - ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్

**అమరావతి– సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (హూదా) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్?కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్?ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

**భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'**
భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

**ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**
కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ఇక పెద్దన్న పాత్ర ముగింపేనా



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో విసిగిపోయిన ఐరోపా సమాఖ్య దేశాలు, అమెరికా నాయకత్వంలోని ప్రపంచ వ్యవస్థకు ముగింపు పలికి ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి. బలవంతుల చట్టానికి లొంగిపోకూడదని, బెదిరింపులకు బదులు గౌరవాన్ని కోరుకుంటున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూరప్ స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయం పెరిగిందని ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ తెలిపారు. గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి నాటో కూటమికి చేటుగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిపై విసిగిపోయిన మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసు కున్నాయి. అమెరికా నాయకత్వంలో నడిచే వ్యవస్థకు ముగింపు పలికినట్టు ప్రకటించాయి. యూరోపియన్ నాయకులు ఈ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించు కున్నారు. రెండోసారి ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేశారని, ఇకపై ప్రపంచం ఆయనకు భయపడి నడుచుకునే రోజులు పోయాయని వారు భావిస్తున్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. 'బలవంతుల చట్టానికి' ఐరోపా సమాఖ్య లొంగిపోకూడదని అన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన 'యాంటీ-కోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్' (వ్యాపారపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనే సాధనం)ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. 'మేము ఎక్కువ వృద్ధిని, ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం.. అంతేకాదు, బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని కోరుకుంటాం. మేము క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటాం' అని ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక ఫోరమ్ వార్షిక సమావేశంలో మెక్రాన్ అన్నారు. గాజా శాంతి బోర్డులో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించడంతో వారిపై 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారుఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ మార్పుల వేగం, పరిమాణం యూరప్‌లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని ఆమె అన్నారు. 'నూతన స్వతంత్ర యూరప్‌ను నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇది సమయం' అని ఆమె తన ప్రసంగంలో తెలిపారు.బెల్జియం ప్రధాన మంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక కూడలిలో ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొన అతి దారుణమైన పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలని అన్నారు. 'సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి' అని ట్రంప్ సుంకాల బెదిరింపుల గురించి డి వెవర్ వ్యాఖ్యానించారు.'మీరు ఇప్పుడు వెనక్కి తగ్గితే, మీరు మీ గౌరవాన్ని కోల్పోతారు... కాబట్టి మనం ఏకం కావాలి, మీరు లక్ష్మణ రేఖలను దాటుతున్నారని ట్రంప్‌కి చెప్పాలి.. మనం కలిసి నిలబడతామా లేదా విడిపోతామా' అని ఆయన ఒక ప్యానెల్ చర్చలో అన్నారు.అమెరికా నేతృత్వంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ 'ఒక విచ్ఛిన్నాన్ని' ఎదుర్కొంటుందని కెనడా ప్రధాని మార్క్ కార్నీ మరింత సూటిగా వ్యాఖ్యానించారు. 'నేను స్పష్టంగా చెబుతున్నాను: మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నాం... అంతర్జాతీయ నియమాల-ఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మాకు తెలుసు. బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహాయించుకుంటారు. వాణిజ్య నియమాలు అమలులో అసమానంగా వ్యవహరిస్తారు... అంతర్జాతీయ చట్టం నిందితుడి లేదా బాధితుడి గుర్తింపును బట్టి వేర్వేరు కఠినత్వంతో వర్తింపజేస్తారు' అని ఆయన అన్నారు.కెనడా ప్రధానిగా కార్నీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ వ్యవహారశైలిపై పదేపదే హెచ్చరించారు. ట్రంప్ తన దావోస్ పర్యటనలో గ్రీన్‌లాండ్‌పై చర్చించడానికి నాటో సెక్రటరీ-జనరల్ మార్క్ రుట్టే, ఇతర పార్టీలతో సమావేశం కావాలని యోచిస్తున్నట్లు తెలిపారు. కానీ, మంది సంబంధిత పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాకపోవచ్చు. ట్రంప్‌ను కలవడం ఇష్టం లేక డెన్మార్క్ ప్రధాని దావోస్‌కు హాజరు కాలేదు. మెక్రాన్ కూడా అమెరికా అధినేతను కలవకుండానే స్విట్జర్లాండ్ నుంచి బయలుదేరారు. జర్మనీ, యూకే నేతలు కూడా కలిసే అవకాశం లేదు.గ్రీన్‌లాండ్ స్వాధీనం కోసం.. తాను సైన్యాన్ని ఉపయోగించి బలవంతం చేయబోనని.. ట్రంప్ తేల్చి చెప్పారు. కానీ గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌లాండ్ విక్రయానికి నిరాకరిస్తున్న డెన్మార్క్, ఐరోపా దేశాలపై ఆర్థిక ఆంక్షల హెచ్చరికలు జారీ చేశారు. గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికాలో భాగమని.. ప్రపంచ రక్షణ కోసం అది అమెరికాకు అవసరమని వాదించారు. ఈ పరిణామం అమెరికా-ఐరోపా దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది.

## రాజధానిలో ముగ్గురు ఎస్‌డిసిల నియామకం
### ఇంకా ఎనిమిదిమంది అవసరం

**అమరావతి - సూర్య వాస్తవం**

అమరావతి రాజధాని రెండోదశ ల్యాండ్ పూలింగు పథకంలో భాగంగా ముగ్గురు స్పెషల్? గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు విధుల్లో చేరారు. ఇప్పటికే సిఆర్‌డిఎలో ఎస్‌డిసిల కొరత ఉన్న సంగతి తెలిసిందే. రెండోదశలో 20494 ఎకరాలు తీసుకోవాలనుకున్న ప్రభుత్వం దానికి వీలుగా ఎనిమిది యూనిట్లు ఏర్పాటు చేసింది. వీటికి కాంపిటెంట్ అథారిటీలుగా ప్రతి గ్రామానికి ఒక ఎస్‌డిసి అవసరం ఉంది. రెండోదశలో ఎనిమిది యూనిట్లకు ఎనిమిది మందితోపాటు కో-ఆర్డినేషన్ కోసం మరో ముగ్గురు మొత్తం 11 మంది అధికారుల అవసరం ఉంది. ప్రస్తుతం తుళ్లూరు మండలంలోని పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రాపురం గ్రామాలు పూలింగు పరిధిలో ఉండగా, వీటిల్లో వడ్డమాను గ్రామానికి ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చారు. అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెద్దమద్దూరు, యండ్రాయి. కర్లపూడి గ్రామాల్లో పూలింగు చేయాల్సి ఉండగా, వైకుంఠపురం మినహా మిగిలిన గ్రామాల్లో ప్రక్రియ మొదలుపెట్టారు.

# ఏపీ వైపే అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ - సూర్య వాస్తవం**

దావోస్‌ల ప్రపంచ పెట్టుబడుల సదస్సు జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. పరిశ్రమలతో పాటు సంస్థల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. అయితే ఈసారి ఇండియాలోని పలు రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులతో పాటు కీలక మంత్రులు వెళ్లారు. దాదాపు పదికి పైగా పెవీలియన్లు ఏర్పాటు చేశారు. అయితే ఇవన్నీ ఒకే చోట ఉండడం విశేషం. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల మధ్య పెట్టుబడుల కోసం ఆసక్తికర పోటీ నడుస్తోంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య పోటీ ఆరోగ్యకరంగా ఉంది. అయితే భారీ ఆఫర్ వచ్చింది. విశాఖలో లక్ష కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ఆర్ఎంజెడ్ సంస్థ ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతుంది. అయితే పొరుగున ఉన్న తమిళనాడు వాసులు ఈ అవకాశం చేజారి పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధించి ఓ ట్వీట్ వైరల్ అవుతోంది.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. విశాఖలో ఆర్ఎంజెడ్ సంస్థ.. కాపులుప్పాడలో ఫేజ్ 1 ఐటీ పార్కులో జిసిసి పార్కు ఏర్పాటు చేయనుంది. ఆ సంస్థ ఎండి మనోజ్ మెండాతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. రాబోయే పదేళ్లలో దాదాపు పది మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే దక్షిణాది రాష్ట్రాలకు కాదని.. ఏపీకి పెట్టుబడులు రావడం పై.. చెన్నై అప్డేట్స్ పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్ నుంచి ఆసక్తికర ట్వీట్ చేశారు.' బెంగళూరు, హైదరాబాద్ లు చెన్నై ను వెనక్కి నెట్టినట్టేనా? కోయంబత్తూర్ ను విశాఖపట్నం వెనక్కి నెట్టేసింది. దీనికి కారణం ఆఫీసుల కోసం అవసరమైన స్థలం దొరకక పోవడమే. విశాఖపట్నం ఆర్ఎం జెడ్, సత్వా, రహేజా వంటి పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలను




ఆకర్షించగలిగింది. కానీ మన తమిళనాడు ప్రభుత్వం చెన్నైలో కూడా ఈ కంపెనీలను తీసుకురాలేక పోయింది. మరో మంచి అవకాశం చేజారి పోతోంది' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ట్వీట్ ఉంది. విశాఖకు ఆర్ఎం జెడ్ తరలి వెళ్లడం కోయంబత్తూర్ కు కోలుకోలేని దెబ్బ అని పరోక్షంగా ప్రస్తావించారు. మంత్రి నారా లోకేష్ ఆర్ఎంజెడ్ చైర్మన్ మనోజ్ మెండాతో చర్చలు జరిపారు. ఈ చర్చలు సక్సెస్ కావడంతో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. విశాఖలోని కాపులుప్పాడ ఫేస్ వన్ ఐటీ పార్కులో జిసిసి పార్క్ ఏర్పాటు చేయనుంది. 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నారు. దశలవారీగా ఈ ప్రాజెక్టును కూడా చేపట్టనున్నారు. ఇందుకోసం 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. రాయలసీమలో లాజిస్టిక్ పార్క్.. రాయలసీమలో సైతం ఆర్ఎంజెడ్ గ్రూపు లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించింది. టేకులోడు వద్ద సుమారు 1000 ఎకరాల్లో ఈ లాజిస్టిక్ పార్కు అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను ప్రారంభిస్తే.. అందుబాటులోకి వస్తే లక్ష ఉద్యోగాలకు సంబంధించి మార్గం సుగమం కానుంది. మరోవైపు ఆర్ఎంజెడ్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన తరుణంలో.. మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.కోయంబత్తూర్ లో ఆర్ఎం జెడ్ పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నా.. ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయలేకపోయిందనేది వీరి వాదన. కర్ణాటక నుంచి ఇటువంటి అభ్యంతరాలు వచ్చాయి. చాలామంది ఐటి నిపుణులు, కంపెనీల నిర్వాహకులు ఇదే మాదిరిగా ట్వీట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో తమిళనాడు రాజధాని చెన్నైకు రావాల్సిన కంపెనీలు హైదరాబాద్, బెంగళూరుకు తరలి వెళ్లాయి. ఇప్పుడు కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖకు వెళ్ళిపోతున్నాయి అనేది తమిళనాడు వాసుల ఆవేదన. కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖ వైపు చూస్తున్నాయని వారు చెప్పుకొస్తున్నారు. కోయంబత్తూర్ అనేది టైర్ 2 నగరం. అదే స్థాయిలో ఉంది విశాఖపట్నం. అయినా సరే విశాఖకు పరిశ్రమలు వెళ్లిపోతుండడం వెనుక అక్కడి ప్రభుత్వం చూపుతున్న చొరవ కారణమని తమిళనాడు ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఏపీ ప్రభుత్వ అనుకూల విధానాలతోనే కంపెనీలు ఏపీ వైపు మొగ్గ చూపుతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ ఆసక్తికర ట్వీట్ వైరల్ అవుతోంది.

# సార్..ఈ సారైనా అవకాశం ఇవ్వండి

### - అధినేతకు వేడ్కోలు

**కాకినాడ - సూర్య వాస్తవం**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక అంతర్గత భేటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో, పలువురు సీనియర్ నేతలు ఆయనను వ్యక్తిగతంగా కలిశారు. ఈ సమావేశాలు బయటకు సాధారణంగానే కనిపించినా, లోపల మాత్రం తీవ్రమైన ఆవేదన వ్యక్తమైందని సమాచారం."సర్? ఉద్యోగం వదిలేసి పార్టీ కోసం వచ్చాను. 25 ఏళ్లుగా సేవ చేస్తున్నా. నన్ను ఒక్కసారి గమనించండి" అంటూ ఒక నేత భావోద్వేగానికి లోనయ్యారు. మరో నేత "గత ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా టికెట్ త్యాగం చేశాను. ఇప్పుడు కూడా పట్టించుకోకపోతే నియోజకవర్గంలో తలెత్తు కోలేను" అని విన్నవించారు. ఇలా ఒక్కొక్కరు తమ సమస్యలను, త్యాగాలను చంద్రబాబు ముందు ఉంచారు. బయటికి చెప్పకపోయినా, లోపల వారి ఆకాంక్ష ఒక్కటే అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆ ఆకాంక్ష..త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లు. మొత్తం నాలుగు సీట్లు ఖాళీ అవుతున్న నేపథ్యంలో, అందులో కనీసం



రెండు సీట్లు టీడీపీకి దక్కే అవకాశం ఉందని అంచనా. ఈ రెండు సీట్ల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు ఈ రేసులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో ఒక ఎస్సీ నాయకుడు కూడా ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. గతంలో పోలీస్ ఉద్యోగాన్ని వదిలేసి టీడీపీలో చేరిన ఈ నేత, పార్టీ కోసం నిరంతరం పనిచేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి అయినా తనకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో చంద్రబాబును కలిసినట్లు తెలుస్తోంది.మరోవైపు, ఒక మాజీ మంత్రి తన డిమాండ్‌ను బలంగా వినిపించినప్పటికీ, బహిరంగంగా మాత్రం ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పార్టీలో చర్చ నడుస్తోంది. ఎవరు నేరుగా "నాకు రాజ్యసభ సీటు కావాలి" అని చెప్పకపోయినా, తమ సేవలు, త్యాగాలు, సామాజిక సమీకరణలు అన్నీ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం.ఈ భేటీలు జరిగిన రెండు రోజుల తర్వాతే ఈ వ్యవహారం బయటకు రావడం విశేషం. అప్పటివరకు ఎవరి భేటీ వారిదే అన్నట్టు నిశ్శబ్దంగా సాగింది. అయితే ఇప్పుడు ఈ రాజ్యసభ సీట్ల అంశం టీడీపీలో కొత్త చర్చకు తెరలేపింది. చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, సామాజిక సమతుల్యతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారు, పార్టీకి విధేయత చూపిన వారిని ఎలా ఆదరిస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది. రానున్న రోజుల్లో ఈ అంశం పార్టీ అంతర్గత రాజకీయాలను మరింత వేడెక్కించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు

# దూకుడు పెంచిన ఈడీ

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక్కసారిగా దూకుడు పెంచడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు ఏదో జరగబోతోందన్న సంకేతాలు ఇస్తున్నాయి. మాజీ ఎంపీ విజయసాయిరెడ్, ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డిలను ఈడీ వరుసగా విచారణకు పిలవడం ఈ కేసులో కీలక మలుపుగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి జైలుకు వెళ్లి రాగా, విజయసాయిరెడ్డి మాత్రం తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకుని అరెస్టు నుంచి తప్పించుకున్నారు. విజయసాయిరెడ్డి ఇటీవల పార్టీ అధినేత జగన్‌కు దూరం జరిగి.. రాజకీయాల నుంచి వైదొలిగారు. వైసీపీకి రాజీనామా చేశారు. సిట్ విచారణలో ఆయన కీలకంగా ఉన్నారని చాలా వివరాలు చెబుతున్నారన్న ప్రచారం ఉంది. నిందితుడిగా ఉన్నప్పటికీ ఆయనన సిట్ అరెస్టు చేయలేదు. తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకున్నారు. అదే సమయంలో రాజకీయంగా సైలెంట్ గా లేరు. జగన్ చుట్టూ ఉన్న కోటరీపై బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు.




అంతర్గతంగా ఆయన సిట్, ఈడీ అధికారులకు కీలక సమాచారం అందిస్తున్నట్లు వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతున్నారని.. భావిస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలన్నీ చూసుకున్న వ్యక్తిగా విజయసాయిరెడ్డి ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో అత్యంత కీలకం కానుంది.ఇప్పటికే జైలు నుంచి బయటకు వచ్చిన మిథున్ రెడ్డిని ఈడీ మళ్ళీ విచారించడం వెనుక బలమైన ఆర్థిక లావాదేవీల ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం కంపెనీల నుంచి వచ్చిన ముడుపులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి ఖాతాల్లోకి చేరాయి? అన్న అంశాలపై ఈడీ ఆరా తీస్తోంది. విజయసాయిరెడ్డి సహకారం అందిస్తు న్నందున ఆయన ఇచ్చిన సమాచారాన్ని మిథున్ రెడ్డి ముందు ఉంచి ఈడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు కీలక నేతల విచారణ పూర్తయిన తర్వాత, ఈ కేసు నేరుగా పార్టీ అత్యున్నత నాయకత్వం చుట్టూ ముసురుకునే అవకాశం ఉంది.ఒకవైపు విజయసాయిరెడ్డి తిరుగుబావుటా ఎగురవేయడం, మరోవైపు దర్యాప్తు సంస్థల వేగం పెరగడం జగన్ కోటరీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వీరిద్దరి విచారణ తర్వాత మరికొన్ని కీలక అరెస్టులు ఉండవచ్చని లేదా విదేశీ నిధులకు సంబంధించిన ఆధారాలు బయటపడవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద ఏపీ లిక్కర్ స్కామ్ ఇప్పుడు కేవలం అవినీతి కేసుగా కాకుండా, వైసీపీ, జగన్ రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేసే దిశగా సాగుతోందని ఆ పార్టీ వర్గాలు ఆందోళనతో ఉన్నాయి.

### పదేళ్ల క్రితం నాటి హత్య కేసులో

# నిందితులకు జీవిత ఖైదు

**- అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** సోమల పోలీస్ స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో జరిగిన ఒక హత్య కేసులో నేరస్తులకు మదనపల్లె రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ చారిత్రాత్మక తీర్పు నిచ్చింది. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా శాస్త్రీయ ఆధారాలతో, పక్కాగా సాక్ష్యాలను ప్రవేశపెట్టిన పోలీస్ అధికారులను, ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

కేసు వివరాలు:

2016 జనవరి 25వ తేదీన సోమల మండలం, ఇరికిపెంట పంచాయతీ ఎర్రమిట్ట గ్రామంలో వి. కమలమ్మ (47) అనే మహిళ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై సోమల పోలీసులు కేసు (Cr.No. 2/2016) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోర్టు తీర్పు

గౌరవనీయ రెండవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి.వి.ఎస్. సూర్యనారాయణ మూర్తి ఈ కేసును విచారించి, నిందితులపై నేరం రుజువు కావడంతో తీర్పు వెలువరించారు. నిందితులు ఏ1 - వీరపల్లి శ్రీనివాసులు నాయుడు (48), ఏ2- వి. గంగులమ్మ (70).శిక్ష వీరిద్దరికీ సెక్షన్ 302 ఐపీసీ కింద జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి రూ. 5000 జరిమానా. సెక్షన్ 324 కింద మరో ఏడాది జైలు శిక్ష మరియు రూ. 1000 జరిమానా విధించారు. (మొత్తం జరిమానా రూ. 12,000).నేరంలో పాలు పంచుకున్నట్లు తగిన ఆధారాలు లేనందున ఏ3 (వెంకటరమణ నాయుడు)ను కోర్టు విడుదల చేసింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.. "బాధితులకు న్యాయం జరగాలంటే దర్యాప్తులో నాణ్యత చాలా ముఖ్యం. పదేళ్ల క్రితం నాటి కేసు అయినప్పటికీ, పట్టువదలక సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చేసిన సోమల పోలీసులను, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్. శైలజని మన స్ఫూర్తిగా అభినం దిస్తున్నాను. నేరస్తులు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు మరొకసారి నిరూపించింది" అని పేర్కొన్నారు. నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన కొలిక్కి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క అధికారి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

### మహాత్మా గాంధీ జాతియ ఉపాధి పథకం

# యధావిధిగా అమలు చేయాలి

**పులివెందుల ఆర్డీఓకి వినతి**






**పులివెందుల- సూర్య వాస్తవం :** మహాత్మా గాంధీ జాతియ ఉపాధి గ్రామీణ పథకం యధావిధిగా అమలు చేయాలని పులివెందుల ఆర్డిఓకి పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం ధ్రువ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. పులివెందుల నియోజకవర్గంశీ పులివెందులలో మహాత్మా గాంధీ జాతియ ఉపాధి గ్రామీణ పథకం యధావిధిగా అమలు చేయాలనీ,వికసిత్ భారత్ రాంజీ కి మార్చవద్దనీ ఆర్డీఓ కార్యాలయం నందు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ,పులివెందుల పట్టణ అధ్యక్షులు బోనాల కాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ,నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబు ,బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు,నాయకులు సాయి,శ్యామ్,వినయ్ తదితరులతో కలిసి నిరసన కార్యక్రమము చేపట్టి, ఆర్?డిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిశీధి .పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతు మహాత్మా గాంధీ జాతియ ఉపాధి గ్రామీణ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 2 2006 న ఉమ్మడి అనంతపురం జిల్లాలో నీ సింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లిలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ,సోనియా గాంధీ ప్రారంబించారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం విబి రాంజీ తీసుకురావడం జరుగుతుంది త్వరలో, పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాత్మా గాంధీ జాతియ ఉపాధి గ్రామీణ పథకశీ ధ్వారా కూ లిలకు ఉద్యోగం హోదాను కల్పించారు. డైరెక్టుగా ధనం వారి బ్యాంక్ ఖాతాలలోనపడుతుంది. దీని సంబందించిన నిదులు 90శాతం కేంద్రప్రభుత్వం, 10%రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది, దీని ద్వారా ఎ బక్క కార్మికుడు కాలి కడుపుతో ఉండడు, అధే విధముగా చన్న, చిన్న కాల్వలు శుభ్రపరచడం, ఇంకుడు గుంతలలో నీరు నిల్వచేయడం వల్లన వ్యవసాయం అభివృద్ది చెందుతుంది. కానీ విబిరాంజీ పథకం అమలు అయితే 60శాతం కేంద్రం, 40శాతం రాష్ట్రం నిదులు ఇస్తారు. ఇప్పుదున్న రాష్ట్ర పరిస్థితుల్లో 40శాతం ఇవ్వడం అంత సులువు కాదు, దీని వల్లన కులిలకు, కర్షకులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున మీరు మా మన్న విని మన్నించి గవర్నర్, రాష్ట్రపతి, సిఎంల దృష్టికి తీసుకు వెళ్లి యధావిధిగా మహాత్మా గాంధీ జాతియ ఉపాధి గ్రామీణ పథకం అమలు చేయాలని ఆర్డిఓని కొరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### షిరిడి సాయిబాబా ఆలయంలో

# ప్రారంభమైన మాఘమాస పూజలు

**- ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు**
**- భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించండి**
**- ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందులలో పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్త మాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా మాఘ మాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వసంత పంచమి వేడుకలను విజయవంతం చేద్దాం



**పులివెందుల - సూర్య వాస్తవం :** ఈనెల 23వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గంటల కి వసంత పంచమి సందర్భంగా తిరుపతి ఇస్కాన్ ఆధ్వర్యంలో పులివెందులోని పాత బస్టాండ్ దగ్గర నుంచి వాసవి కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ ఉంటుందని అనంతరం పులివెందులోని అలవలపాడు రోడ్డులో గల వాసవి కళ్యాణ మండపంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ లొ భాగంగా 5 సాయంకాలం సరస్వతి పూజ మరియు పిల్లకు భగవద్గీత ఆధారంగా వ్యక్తిత్వ వికాసం మీద ప్రత్యేకమైన ప్రసంగం ఉంటుందని తిరుపతి ఇస్కాన్ ప్రతినిధులు రాధా మనోహర్ దాస్, రాఘవ గోస్వామి దాస్, శ్రీకృష్ణ కాంతదాస్, నాగరాజు, గోవర్ధన్ విహారి దాస్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాధా మనోహర్ దాస్ వస్తున్నారు. అని కావున పిల్లలు తల్లిదండ్రులు హిందూ బంధువులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు కార్యక్రమం అనంతరం అల్పాహారం కూడా ఉంటుందని అన్నారు.

### కడపలో జరగబోయే అతిపెద్ద దీని ఇస్తిమాకు 1.25 కోట్లు విడుదల

**- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ షేక్. మహబూబ్ భాషా**



**పులివెందుల -సూర్య వాస్తవం :** కడప నగరంలో జనవరి 23, 24, 25 తేదీలలో జరగనున్న దీని ఇస్తిమా కు రెండు తెలుగు రాష్ట్రాల ముస్లిం మైనార్టీ ప్రజలందరూ తరలి రావాల్సిందిగా హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ఇస్తిమా కార్యక్రమం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1.25 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూక్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అతిపెద్ద ఇస్తిమా విజయవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగా ఇస్తిమాకు రూ కోటి 25 లక్షలు నేరుగా జిల్లా కలెక్టర్ కు చేరేలా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. దేశం నలుమూలల నుండి కడపకు రానున్న ముస్లిం సోదరులకు కూటమి ప్రభుత్వం ప్రత్యక్ష, పర్యవేక్షణలో భద్రత,రవాణా త్రాగునీరు, వైద్యం,వసతి, పారిశుద్ధ్యం వంటి అన్ని అంశాల్లో అత్యుత్తమ ప్రమాణాలతో సౌకర్యాలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లకు ఈ నిధులు ఉపయో గించనున్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసేవారికి ఎటువంటి అసౌకర్యాలు మరియు కొరత లేకుండా రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు.

### తెలుగు భాషా వేత్త గిడుగు రామమూర్తి 86వ వర్ధంతి




**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబు బకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబా బు ఆధ్వర్యంలో గిడుగు రా మమూర్తి 86వ వర్ధంతి ఘ నంగా నిర్వహించారు.ముం దుగా తెలుగు భాషా వేత్త గిడుగు రామ మూర్తి చిత్ర పటా నికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,కోశాధికారి జెన్నే కు ల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ తెలుగు వాడు క భాషా ఉద్యమ పితా మహు డు.గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చి,నిత్య వ్యవహారం లోని భాష లో ఉ న్న అందాన్ని వీలును తెలియ జెయుచెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భా షోద్యమానికి మూలపురుష డు.ఈయన చరిత్ర కారుడు, సంఘ సంస్కర్త, హేతువాది అని కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రెసిడెంట్ అబూబా కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్,వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్,విజయ భాస్కర్ రెడ్డి,వెంకటేష్లక్ష్మి నారాయణ రెడ్డి,గోవిందప్ప, నారాయణ శెట్టి,అస్సన్ అహమ్మద్,సుబ్బా ర్,శామ్యూల్, మద్దులేటి, ఓబు లేసు తదితరులు పాల్గొన్నా రు.

### భక్తిశ్రద్ధలతో భాగవత పఠనం



**లింగాల -సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండల తాతిరెడ్డి పల్లి నూతన రామాలయంలో బుదవారం 4 వరోజు విజయ వంతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా దంతలపల్లి భాగవత భక్త సమాజం నిర్వహణలో దాతల సహకారంతో సాంప్రదాయ పద్ధతిలో భక్తులను అలరింప చేస్తూ భాగవతా పఠన కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండ లాగుడు పోటీల విజేతలకు బహుమతులు







**పామిడి - సూర్య వాస్తవం :** పామిడిలో అంకాళమ్మ, కుంటెమ్మ 18వ జాతర సందర్భంగా ఒంగోలు జాతి ఎద్దులు బండ లాగుడు పోటీలు న్యూ కేటగేరి విభాగంలో 25జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఒకదానికి మించి మరొకటి పోటీ పడ్డాయి. చిరంజీవి బృందం యాంకరింగ్‌తో ప్రేక్షకులను అలరింపజేశారు. దాతలను, పాల్గొన్న ఎడ్ల యాజమానులను, ముఖ్య అతితులను ఘనంగానిర్వహణ కమిటీ వారు ఘనంగా శాలువ లతో సత్కరించారు. రాత్రి 12గంటల వరకు ఫ్లడ్ లైట్ల కాంతుల మధ్య జరిపిన పోటీలో ఎద్దుల యజమానులు బి. వెంకటసుబ్బయ్య, పిన్నాపురం, మొదటి బహుమతి రూ 50వేలు 2వ బహుమతి కుమ్మేత చంద్రశేఖర రెడ్డి, గోళ్ళపల్లి, రూ.40వేలు, 3వ స్థానం షేక్ మహమ్మద్ ఫరిద్, ఏ. నారాయణపురం, రూ.30వేలు, భూమా గోవర్ధన రెడ్డి,బిల్లాల పురం, 20వేలు ఇతరులు 5బహుమతులు అందుకున్నారు.

## చీని పంట సాగుపై అవగాహన







**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ సింహాద్రిపురంలో కడప రీసెర్చ్ సెంటర్ కెవికె హార్టికల్స్ శాఖ అధికారులు రైతాంగానికి చీని పంట సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఏడిఏ రామమోహన్ రెడ్డి, కొండాపురం వ్యవసాయ అధికారి రామాంజల్ రెడ్డి, సింహాద్రిపురం వ్యవసాయ అధికారి అవినాష్, ప్రకృతి వ్యవసాయ అధికారి సుబ్బరాయుడు, కడప భారతీయ కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ కె లక్ష్మీనారాయణ రెడ్డి, రైతు సేవ సెంటర్ మొదలగు అధికారులు, రైతులు, మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో చీని పంట సాగుకు సంబంధించి దిగుబడులు అధికం చేసుకునేందుకు అవలంబించవలసి నటువంటి విధానాలను, పండిన పంటను మార్కెటింగ్ చేసే ప్రక్రియను రైతాంగానికి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## ఊరి మధ్యలో ఉన్న స్మశాన వాటికను మార్చాలి: సీపీఐ

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పెద్దహుల్తి గ్రామంలో ఊరు మధ్యలో ఉన్న స్మశాన వాటికను ఊరికి దూరంగా తరలించాలని సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి సిపిఐ సీనియర్ నాయకులు ఎం. కారన్న గ్రామ ప్రజలు మండల తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఊరు బయట ఉన్న స్మశాన వాటిక ఇప్పుడు ఊరు మధ్యలో ఉన్నది అలాగే స్మశాన వాటికి పక్కన అంగన్వాడి కేంద్రం ఉండడం ఊరి మధ్యలో ఉండటంతో గ్రామ ప్రజలు అక్కడే తిరగడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావడమే కాకుండా చిన్న పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని వారు అన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి స్మశాన వాటికను ఊరికి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెద్ద వీరన్న. ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న. పెద్దహుల్తి సిపిఐ శాఖ కార్యదర్శి సిద్దు పెద్దహుల్తి సిపిఐ నాయకులు రాజప్ప. ఉచ్చన్న. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# అనాథ వృద్ధులకు అన్నదానం ఏర్పాటు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కేపి.వి.రమణ
- ఘనంగా జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన వేడుకలు






**వేంపల్లె - సూర్య వాస్తవం:** స్థానిక పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షులు కెపి. వెంకట రమణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ జన్మదిన సందర్భంగా అనాథవృద్ధులకు అన్న దానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్దా శమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దాసరి రవిశంకర్ కార్యాల యంలో ఘనంగా కేక్ కట్ చేసి చేయడం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేపి.వెంకట రమణ మాట్లా డుతూ... డా.దాసరి రవిశంకర్ జన్మదినం సందర్భంగా అనాద వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశామని, ఆయన ఆయురా రోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించేందుకు ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. జనసేన పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో ముందుకెళ్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు జనసేన పార్టీ మండల యువ నాయకులు గోసల ఆంజనేయులు, తిరుమలశెట్టి నాగమల్లి కార్జున, కెపి.హరి, శివ, లక్ష్మీనారాయణ, గంగులయ్య, రఘునాథ్ రెడ్డి, శ్రీరాములు, చెన్న కృష్ణారెడ్డి, రమణ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంత పెద్ద పామున్నా వచ్చి పట్టుకుంటా

# పాములను ఎవరు చంపొద్దు

- స్నేక్ క్యాచర్ సుదర్శన్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ అయినా సరే ఏ పాము ఉన్న ఫోన్ చేస్తే వచ్చి పట్టుకుంటా అని స్నేక్ క్యాచర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గం గురజాల గ్రామంలో రైతు రవి తోటలో పెద్ద పాము ఉండడంతో సుదర్శన్ రెడ్డికి ఫోన్ చేయగా ఆయన తోట వద్దకు చేరుకుని పొదలలో ఉన్న పెద్ద కొండచిలువను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లో చుట్టుపక్కల ఏ గ్రామంలో అయినా ఇళ్లలో గాని, తోటలలో కానీ, ఇబ్బంది కలిగిస్తుంది అని తెలిస్తే వెంటనే ఈ నెంబర్కు9198666601 95 ఫోన్ చేస్తే వెంటనే అక్కడికి వచ్చి ఎలాంటి పామునైనా ,ఎంత పెద్ద పామునైనా, ఏ రకం పాపునైనా, పట్టుకుంటానని ఆయన తెలిపారు. ఈ కొండచిలువ 10 అడుగుల జంపు 10 కిలోల బరువు ఉందన్నారు. ఎవరైనా కూడా అనవసరంగా ఫోన్ చేయవద్దని కచ్చితంగా పాము ఉంటేనే ఫోన్ చేయాలన్నారు. కొంతమంది పాము ఉందని ఫోన్ చేస్తే అక్కడికి వెళ్తే ఇప్పుడే వెళ్లిపోయిందని చెప్తున్నారని ఆయన అన్నారు. నాకు 100 గొర్లు ఉన్నాయని వాటిని మేపుకుంటూ ఉంటానని అలా ఫోన్ చేస్తే ఇబ్బంది కలుగుతుందన్నారు.

**సుదర్శన్ రెడ్డికి బూట్లు బ్లౌజులు ఇచ్చిన పులివెందుల హరి**

పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ పాములు ఉన్నా కూడా సుదర్శన్ రెడ్డి పడుతున్నాడు అన్న విషయాన్ని తెలుసుకున్న పులివెందుల రైతుబిడ్డ, పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ తరపున సుదర్శన్ రెడ్డికి పాములు పట్టేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు కాళ్లకు బూట్లు, చేతికి బ్లౌజులు అందజేశారు.

## వసంత నాగేశ్వరరావును కలిసిన తులసి రెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ఐతరం గ్రామంలో మాజీ హోంశాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావును రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డీ తులసి రెడ్డి గురువారం ఐతారంలో నాగేశ్వరావు ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిశారు. తులసి రెడ్డికి నాగేశ్వరరావుకు గత 40 సంవత్సరాలుగా మంచి పరిచయం ఉంది.వసంత నాగేశ్వరరావు కుమారుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గానికి టిడిపి శాసనసభ్యునిగా ఉన్నారు. వసంత నాగేశ్వరరావు 80 సంవత్సరాల పైబడి వయసు ఉన్నప్పటికీ ఇప్పటికీ చాలా చురుకుగా ఉన్నారని తులసి రెడ్డి అన్నారు. హోంమంత్రి అంటే ఇప్పటికీ వసంత నాగేశ్వరరావు జ్ఞాపకం వస్తారన్నారు.నందిగామలో బొబ్బిళ్ళ పాటి గోపాలకృష్ణ సాయి ఆధ్వర్యంలో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆర్థిక సహకారంతో నిర్మించిన దేశభక్తి అయ్యదేవర కాలేశ్వరరావు విగ్రహాన్ని వసంత నాగేశ్వరరావు,మాడపాటి హనుమంతరావు విగ్రహాన్ని తులసిరెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురునాథం ,శివాజీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని సురేష్, నామా వినయ్,గొంది సురేష్, జగ్గయ్యపేట ఎక్స్ ఎమ్మెల్యే రామారావు, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం:** రెండు రోజుల క్రితం అకస్మాత్తుగా చెలరేగిన మంటలతో పత్తికొండ పట్టణంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఆరుబంకులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో గురువారం ఉదయం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న దగ్ధమైన బంకులను పరిశీలించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన బంకు యజమానులతో మాట్లాడి, జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## 25న జాతీయ ఓటర్స్ దినోత్సవం




**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ కార్తీక్ మాట్లాడుతూ 80 సంవత్సరాల పైబడిన వారికి ఓటర్స్ దినోత్సవం 25 వతేదీన వారి ఇంటికి వెళ్లి సన్మానించి కొన్ని బహుమతులను ప్రధానం చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి జగ్గులు, పెన్నులు, హాట్ బాక్సులు, అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, సచివాలయం వెల్ఫేర్ అధికారి రవిశంకర్, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** జాతీయ రహదారి భద్రతా మాసం-2026లో భాగంగా, రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా మదనపల్లె పట్టణంలో రోడ్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం తదితర రహదారి భద్రతా చర్యల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ భద్రతా చర్యలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా, అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కె. ప్రసాద్, జిల్లా రవాణా అధికారి ఎస్. మహేంద్ర, డిఎస్పీ డి. అశోక ప్రతాప్ రావు, ఆర్టీఓ దినేష్ చంద్ర, ఎంవీఐ శివలింగయ్య, ఏఎంవీఐ శ్రీహరి, ఏఎంవీఐ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## షాలేము మినిస్ట్రీ పెద్దలు జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ





**రాయదుర్గం - సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామంలో షాలేము మినిస్ట్రీ ఆధ్వర్యంలో సువార్తమ్మ పిలిప్పి లేట్ స్వగృహం వద్ద షాలేము ప్రేయర్ హాల్‌లో పిలిప్పి నాలుగవ జ్ఞాపకార్థ స్మరణ కార్యక్రమం, ప్రత్యేక కూడిక దేవుని కృపలో ఘనంగా జరిగింది. కర్ణాటక ప్రాంతం, బెంగళూరు పట్టణం ప్రసం గీకులు దైవజనులు డేవిడ్ మరియు జి ఆర్ సురేష్ ప్రసంగించారు అదేవిధంగా దేవుని దయలో పిలిప్పిని, కుటుంబమును కాపాడిన విధమును బట్టి కుటుంబమంతా దేవునికి స్తుతులు చెల్లించారు. కుటుంబమునకు పెద్దదిక్కైనా పిలిప్పి లేట్ ఎంతో మంచి మనసుతో జీవించాడని దేవుని కృపలో పెద్ద కుటుంబమును సంపాదించుకున్నాడని ఆత్మకు దేవుడు శాంతిని అనుగ్రహించాలని ఈ సందర్భంగా అనేకులకు అన్నదానము, ప్రేమ విందు దుప్పట్లు పంపిణీ చేయడం దేవుడు చూపిన మార్గము మా తండ్రి నేర్పిన మంచి బాటని కుటుంబీకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసంగికులుగా డేవిడ్ మరియు జి,ఆర్ సురేష్ మాట్లాడుతూ....క్రీ శే ఫిలిప్పీ గత నాలుగు సంవత్సరాలు క్రితం ప్రభువు నందు నిద్రించారు నీతిమంతులను జ్ఞాపకము, చేసుకొనుట ఆశీర్వాదకరమని జీవితంలో మంచిపేరు తెచ్చుకోవాలని జీవితంలో మంచి సాక్ష్యం కలిగి జీవించాలని క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని బోధించారు తదనంతరం వచ్చిన పాస్టర్లు కు మరియు అవసరతలో ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దైవజనులు డేవిడ్, సూరేష్, జయపాల్, యాకోబు, చందు కాదలూరు ఇస్సాకు, సమూయేలు, రాజు,రాము, ముక్కన్న, కృపానందం ఫిలిప్పీ లేట్ సువార్తమ్మ కుమారులు జయరాం, తిమోతి జాన్ పాల్,జాన్సన్, కూతుర్లు మరియమ్మ , మేరీ జయమ్మ, ఉమక్క, జ్యోతి మరియు కుటుంబ సభ్యులు మారెన్న,ప్రకాష్, రాజన్న,మైలారి, తదితరులు పాల్గొన్నారు

## హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

### - జిల్లా ఎస్పీ చేతుల మీదుగా చెక్కులు అందజేత

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో ఇటీవల వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరు హోంగార్డులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆర్థిక సాయం అందించారు. జిల్లాలో పని చేస్తున్న ఎం.పెద్దన్న ( HG no 563), బాబా ఫకృద్దీన్ (HG no 643)లు వేర్వేరుగా అనారోగ్య కారణాలతో చనిపోయారు. ఈ ఇద్దరి కుటుంబ సభ్యులకు చెరో 5,06,940 ప్రకారం రూ.10,13,880ల చెక్కులు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ డబ్బును వృథా చేసుకోకుండా పిల్లల, కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ జాఫర్, ఏ.ఆర్. ఆర్ ఎస్ ఐ లు నాగేశ్వరరావు, బాబా ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను

# పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

- అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి
- అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఈ నెల 26న స్థానిక మదనపల్లి బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానంలో జరిగే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆరస్ హాలులో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై డిఆర? మధుసూదన్ రావు, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ... భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయా లన్నారు. బీటీ కళాశాల మైదానంలో షామి యానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్య వేక్షించాలని తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులను, కార్లు, ఆటోలు తదితర వాహనాలను దారి మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.అత్యవసర చికిత్స, అత్యవసర మందులు అందు బాటు లో ఉంచుకొనే విధంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎస్పి ఎస్. మహేంద్ర ఏడి సర్వే భరత్ కుమార్, డ్వామా పిడి వెంకటరత్నం,డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు,డి ఎం హెచ్ ఓ లక్ష్మీ నరసయ్య, ఐ సి డి ఎస్ పి డి హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, హార్టికల్చర్ ఆఫీసర్ సుభాషిని, హౌసింగ్ పిడి రమేష్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి నాగేంద్ర రాజు, ఏపీ ఎస్పీడీసీఎల్, జిల్లా అగ్నిమాపక, ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ, జిల్లా హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, సాంఘిక సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఏపీఎస్ఆర్టీసీ, జీఎస్టీ అధికారులు, ఇరిగేషన్ అధికారి, మదనపల్లి తాసిల్దార్, మదనపల్లి మున్సిపల్ అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారికి పునర్జన్మ

- అనంతపురం జీజీహెచ్ చిన్నపిల్లల వార్డు వైద్యుల ఘనత
- వైద్యులు, నర్సులను అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం వైద్యులు, స్టాఫ్ నర్సులు మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకున్న తొమ్మిది సంవత్సరాల వైష్ణవికి పునర్జన్మను ప్రసాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.మలీశ్వరి, ఆర?ంఓ డాక్టర్ గుజ్జల హేమలత, చిన్నపిల్లల విభాగం హెచ్.ఓ.డీ డాక్టర్ రవి కుమార్ విలేకరులకు గురువారం వివరించారు. కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి చెందిన తొమ్మిది సంవత్సరాల వయసు గల వైష్ణవి డిసెంబర్ 20న జ్వరం, ఒంటిమీద దద్దుర్లు, మూర్ఛ, అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు వెంటనే చిన్న పిల్లల వార్డులో అడ్మిట్ చేసుకొని రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్ష చేసి చిన్నారి స్క్రబ్ టైఫాస్, మెదడువాపు, తీవ్రమైన నిమోనియాతో బాధపడుతున్నట్లు గుర్తించి పీఐసీయూలోని వెంటిలేటర్ పై ఉంచి నాలుగు రోజుల పాటు నిరంతర వైద్య సేవలు అందించారు కాస్త కోలుకున్న తర్వాత పీఐసీయూ స్టెప్ డౌన్ అనంతరం సాధారణ వార్డులో ఉంచి 34 రోజుల పాటు నిరంతరంగా అందించిన చికిత్సతో చిన్నారి పూర్తి ఆరోగ్యంగా కోలుకుంది. ఈ సందర్భంగా వైష్ణవి తల్లి మాట్లాడుతూ పెద్దాసుపత్రిలోనే చిన్న పిల్లల విభాగం వైద్యులు, స్టాఫ్ నర్సులు మా బిడ్డను బతికించారు. వాళ్ళు దేవుళ్ళతో సమానమని భావోద్వేగంతో చెప్పారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల వార్డు వైద్య బృందం డా. సంజీవప్ప, డా. ప్రవీణ్ దేన్ కుమార్ డా.భాస్కర్ నాయక్, డా. శ్రీనివాస్ డా.మమత, డా.రాధిక, పీజీ స్టూడెంట్స్, స్టాఫ్ నర్సలను సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అభినందించారు.

## గండిక్షేత్రం ఆలయ ఛైర్మన్, కమిటీ సభ్యుల సమావేశం



**వేంపల్లె - సూర్య వాస్తవం:** పదవి కాలం పూర్తి కావడంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ ,కమిటీ సభ్యులు...దేవుని సేవ చేయడంకి అవకాశం కల్పించిన మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి,ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు. నిత్యాన్నదానం ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయం లో ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందనీ అన్నారు. 18 లక్షలు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. రెండేళ్ల పాటు మాకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు,ఆలయ అర్చకులకు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గండిలో జరిగే అభివృద్ధి పనులకు మా సహాయ సహకారాలు ఉంటాయి అని తెలియజేశారు. మా హయం లో ఇప్పటికీ పూర్తి అయిపోయిన ఆలయం ను పునః ప్రారంభం చెయ్యండి...లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ పనులకు జిల్లా పరిషత్ ఛైర్మెన్ రామ గోవింద రెడ్డి 25 లక్షలు రూ మంజూరు చేశారు. త్వరతగతిన పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. నీటి కొరతను తగ్గించేందుకు కృషి చేయండి అన్నారు. ఇటీవల కాలం లో గండి లో పని చేస్తున్న నలుగురు హౌస్ కీపింగ్ సిబ్బందిని తీసి వేయడం దారుణమని, పొట్ట కూటి కోసం పని చేసుకునే వాళ్లను పార్టీలకు అంటగట్టడం కరెక్ట్ కాదు...నలుగురి హౌస్ కీపింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకుని వారికి న్యాయం చేయాలని తెలిపారు. రెండేళ్లగా ఎపుడు కూడా బోర్డ్ మీటింగ్ నిర్వహించలేదు మా బలవంతంతో ఒకసారి మాత్రమే నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న కమిటీ ఎన్నడూ తీర్మానాలు చేయలేదు అని అన్నారు. తీర్మానాలు చేయకుండా నిధులు డ్రా చేసుకోవడం ప్రస్తుత ఈఓ కే దక్కుతుంది. తమ ప్రమేయం లేకుండా నిధులు డ్రా చేసి ఈఓ దుర్వినియోగం చేశారని తెలిపారు.

## శివ మాలాధారణస్వాములకు

# వాల్మీకి సంఘం అధ్యక్షుల విరాళం



**రాయదుర్గం- సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప శివ మాలాధారణ స్వాములకు విరాళం వితరణ చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో కలిసి అన్నసంతర్పణకు విరాళం అందజేయాలని శివ మాలాధారణ స్వాములు కోరడంతో అందుకు స్పందించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండ ఆ సేవా సమితి సభ్యులతో కలిసి రూ. 5100లు విరాళం ఇచ్చారు. పట్టణంలోని టీచర్స్ కాలనీ పార్కు సమీపంలో వెలిసిన ఓంకారేశ్వర దేవస్థానంలో శివ మాలాధారణ దీక్ష కొనసాగిస్తున్న శివ స్వాములు శివలింగం ఊరేగింపు, ఫిబ్రవరి 2న ఏర్పాటు చేయనున్న శివ దీక్ష మండల పూజ కార్యక్రమం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నసంతర్పణ సహాయార్థం ఆర్థిక సహాయం చేయాలని స్వాములు ఆయనకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన విరాళామందించి స్వాములతో మాట్లాడుతూ మాలాధారణ భక్తులు దైవాంత సంభూతులని మాలాధారణలో ఆ శివుడి కార్యక్రమాలతో మీకు మనశ్శాంతి, ప్రశాంతత లభిస్తాయన్నారు. నిష్ఠితో స్వామి మాలాధారణ ముగించి ఆ ఈశ్వరుని కృపకు పాత్రులు కావాలని, ఆ పరమ శివుడి సన్నిధిలో నిర్మలమైన మనసుతో శివ పూజలు చేయాలని ఆయన తెలిపారు. స్వామివారికి సేవలుచేసుకొని ఆయన దీవెనలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి శివ స్వాములకు సూచించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాటా ్లడుతూ... అడిగిన తక్షణం విరాళం ఇచ్చి మాలాధారణ శివ స్వాములకు సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఆ శివయ్య కృప, ఆశీర్వాదం మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ ఈశ్వరుడిని ప్రార్థిస్తామని మాలాధారణ శివ స్వాములు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గుండు మేస్త్రి మారెన్న, పాలయ్య, మిత్రుడు లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు గొల్ల నాగరాజు, మాలాధారణ శివ స్వాములు రవి, బాబు, ప్రహ్లాద, హరి, చిత్తయ్య, రామాంజీని ఇతర శివస్వాములు పాల్గొన్నారు.

## 24 గంటల్లో హత్య కేసు

# ఛేదించిన రాయదుర్గం పోలీసులు

**- భార్యను హతమార్చిన భర్త అరెస్ట్**



**రాయదుర్గం- సూర్య వాస్తవం:** పట్టణంలో జరిగిన హత్య కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. భార్యను హత్య చేసి పరారైన భర్తను 24 గంటల్లోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రాయదుర్గం పట్టణంలోని ముత్తరాసి కాలనీలో నివసిస్తున్న అలువ కుళ్లాయమ్మ (45) తన భర్త అలువ మారెన్న తరచూ అనుమానాలు పెంచుకొని గొడవలు పడుతున్న నేపథ్యంలో, కుమా రుడితో కలిసి రాయదుర్గం పట్టణంలోని తన పుట్టినింటికి వచ్చి నివసిస్తోంది. ఈ క్రమంలో 20-01-2026 ఉదయం అలువ మారెన్న రాయదుర్గం చేరుకుని, పెద్దల సమక్షంలో కాపురం సర్దుబాటు చేసుకునే విషయమై చర్చ జరిగింది. అదే రోజు రాత్రి భోజనం అనంతరం, భార్యాభర్తలు పక్కనే ఉన్న రేకుల షెడ్డులో నిద్రపోయినట్లు నిందితుడు నమ్మించాడు. 21-01-2026 తెల్లవారుజామున సుమారు 3.15 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం అనుమానంతో భార్యను దూషించిన నిందితుడు తీవ్ర ఆగ్రహానికి లోనై, ముత్తరాసి కాలనీలోని యానాది ఆంజనేయులు ఇంటిలో ఉన్న కొడవలిని తీసుకొని వచ్చి కుళ్లాయమ్మ తల, ముఖ భాగాలపై బలంగా నరికాడు. దీంతో ఆమె తీవ్ర రక్తగాయాలతో సంఘటనా స్థలంలోనే కుప్పకూలింది.స్థానికులు 108 అంబులెన్స్?కు సమాచారం ఇవ్వగా, గాయపడిన కుళ్లాయమ్మను అనంతపురం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ 21-01-2026 ఉదయం ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై రాయదుర్గం పోలీస్ స్టేషన్?లో హత్య కేసు నమోదు చేశారు. కేసును సీరియస్‌గా తీసుకున్న రాయదుర్గం పట్టణ ఇన్స్పెక్టర్ జె. జయ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ జి. ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా రాయదుర్గం-బి.ఎన్.హళ్లి రోడ్ సమీపంలోని శ్రీ ముద్దనేశ్వర స్వామి ఆలయ ఆర్చ్ వద్ద నిందితుడు అలువ మారెన్నను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గౌరవ న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు అతడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

- వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలి
- ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్




**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం:** రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత మాసోత్స వాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణుచరణ్, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు మరియు క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత 21 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 96 అవగాహన సదస్సులు నిర్వహించారని, ఇందులో సుమారు 5,000 మంది విద్యార్థులు, 2,000 మందికి పైగా డ్రైవర్లు, వాహనదారులు మరియు ప్రజలు పాల్గొన్నారన్నారు. రవాణా శాఖ అధికారులు జిల్లాలో 37 ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్ లను) గుర్తించి, వాటికి అవసరమైన మరమ్మతులు మరియు ఆడిటింగ్ పూర్తి చేశారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై సుమారు 2000కు పైగా కేసులు నమోదయ్యాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 30 నుండి 35 వరకు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశారని, డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా కంటి పరీక్షలు, రక్త పరీక్షలతో కూడిన హెల్త్ క్యాంపులను రవాణా శాఖ ఏర్పాటు చేసిందన్నారు. రహదారి భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిటిసి వీర్రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారు 360 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది 18 నుండి 25 ఏళ్లలోపు యువత ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి చిన్నపాటి అజాగ్రత్తలే ప్రాణాంతకమ వుతున్నాయన్నారు. ఇప్పటివరకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించామని, ఇకపై నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ లేకపోతే 1,000 రూపాయల జరిమానా డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే 5,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 'జీరో ఫటాలిటీ' అంటే ఒక్కరు కూడా ప్రమాదాల్లో చనిపోకూడదనే లక్ష్యంతో రవాణా, పోలీస్, ఇంజనీరింగ్,వైద్య శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. ?ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సురేష్ నాయుడు, డిఎస్పీ మహబూబ్ భాష, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రవాణాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ తనిఖీ



గుత్తి - సూర్య వాస్తవం: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులను పరిశీలించి,సి బ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. వాటర్ టాక్స్,ప్రాపర్టీ టాక్స్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని సూచిం చారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని కోరారు.

## శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

నాయుడుపేట- సూర్య వాస్తవం: రిపబ్లిక్ డే సందర్భంగా నాయుడుపేట పట్టణం లోని శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా గత 20 ఏళ్లుగా నిరంతరంగా తమ కళాశాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాల ద్వారా అనారోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక మందికి సకాలంలో రక్తం అందించగలిగామని తెలిపారు. శ్రీ వేమ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో, నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఉత్సాహవంతులైన యువకులు, సామాజిక సేవా దృక్పథం కలిగిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పిలుపునిచ్చారు.

## సంఘ సమస్యల ఉద్యోగుల హక్కులు సంక్షేమ అంశాలపై చర్చ




**పులివెందుల రూరల్- సూర్య వాస్తవం :**సంఘ సమస్యలు, ఉద్యోగుల హక్కులు మరియు సంక్షేమ అంశాలపై చర్చించ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కడప జిల్లా ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ అధ్యక్షులు బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో, మహారాష్ట్ర రాష్ట్రంలోని షిర్డీలో నిర్వహిం చబడుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ - అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అసోసియేషన్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ ఆదేశాల మేరకుహాజరవుతున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,కడప జిల్లా సెక్రటరీ నిత్య పూజయ్య, అన్నమయ్య జిల్లా శ్రీనివాసన్, కడప జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య,అన్నమయ్య జిల్లా సహాయ అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు మహాదేవ్,అన్నమయ్య జిల్లా బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు జయచంద్ర రాజంపేట తాలూకా అధ్యక్షులు వరదయ్య ఈ సమావేశంలో సంఘ సమస్యలు, ఉద్యోగుల హక్కులు, సంక్షేమ అంశాలపై చర్చించనున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవ వేడుకలు

**- భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు**

**పులివెందుల -సూర్య వాస్తవం:** పులివెందుల నుండి కదిరి ప్రధాన రహదారి వద్ద కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఏడవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా స్వామివారికి ఉదయాస్తమాన వేద పండితులచే పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం అభయాంజనేయ స్వామి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, అభయాంజనేయ స్వామి ఉత్సవ మూర్తి ఎత్తుకొని ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి నామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ ఈ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వాటిలో భాగంగా గురువారం ఆలయ ఏడవ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# శభాష్.... అనంత పోలీస్..!

## - 24 గంటలలో హత్య కేసును ఛేదించిన నాలుగో పట్టణ పోలీసులు...
## - నిందితుడు అరెస్ట్... రిమాండ్ కు తరలింపు

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని స్థానిక నాలుగవ పట్టణ పరిధిలో జరిగిన హత్య కేసును నాలుగవ పట్టణ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని పట్టుకొని కటకటాల్లోకి తరలించారు. సిఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.....అనంతపురంలోని అశోక్ నగర్?కు చెందిన సయ్యద్ అల్లా బకాష్ (నిందితుడు) ఈ నెల 20 వ తేదీ సాయంత్రం తన వ్యక్తిగత పనిమీద స్థానిక మారుతి నగర్?కు వెళ్లాడు. పని ముగించుకొని రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో రామ్ నగర్ పార్క్ లైన్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నాడు.అదే సమయంలో అనంతపురంలోని కోవూరునగర్?కు చెందిన మహమ్మద్ అతావుల్లా కూడా అక్కడ నడుచుకుంటూ వస్తుండగా, వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగి వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మహమ్మద్ అతావుల్లా తన తల్లిని దూషించాడనే కారణంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన అల్లా బకాష్ అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో కొద్దిదూరం వెంబడించాడు. రామ్ నగర్ పార్క్ నాలుగు రోడ్ల కూడలిలో రాయి తీసుకొని మహమ్మద్ అతావుల్లా తల వెనుక భాగంపై



బలంగా కొట్టాడు. దీంతో అతావుల్లాకు తీవ్ర రక్తగాయం అయ్యి అక్కడికక్కడే కూలిపోయాడు. అనంతరం నిందితుడు సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా... గాయపడిన మహమ్మద్ అతావుల్లాను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ మహమ్మద్ అతావుల్లా 21 వ తేదీ ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేశారు. కేసును సీరి యస్‌గా పరిగణించిన నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ ఎన్. జగదీష్, సబ్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి రెండు ప్రత్యేక బృందాలు గా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**- నిందితుడి అరెస్టు**

ఈ క్రమంలో స్థానిక రామ్ నగర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయ ముఖద్వారం సమీపంలో నిందితుడు అల్లా బకాష్‌ను అరెస్ట్ చేసి గౌరవ కోర్టు ఉత్తర్వులు మేరకు రిమాండ్ తరలించారు.

# రైతులకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీఏ

**- ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరైతు ఉపయోగించుకోవాలి**
**- గిత్త ఎమ్మెల్యే జయసూర్య, వై.నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంస్ చైర్మన్**

**కర్నూల్ -సూర్య వాస్తవం :** కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ నందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశానుసరం నందికొట్కూరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేంద్రం సంస్థ మార్కుఫెడ్, నాఫెడ్ డీసీఎంస్ ద్వార కందుల కానుగోలు కేంద్రాన్ని ప్రారంభించినడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి, వేంకటేశ్వరులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్,



మాంద్ర సురేందర్ రెడ్డి, నందికొట్కూరు మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, డిఎం మార్క్‌ఫెడ్, ఏడిఏ గిరీష్



డీసీఎంస్ మేనేజర్ రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ మృత్యుంజయ రెడ్డి, పుల్లారెడ్డి రైతు సంఘం అద్యక్షులు,కెసి కెనాల్ ఛైర్మన్ పరమేశ్వరరెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ కొత్తపల్లి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మరియు డీసీఎంస్ చైర్మన్ వై. నాగేశ్వర్ రావు యాదవ్ మాట్లా డుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశానుసరం రైతుల కోసం కందుల కనుకొలు ప్రారంభించడం జరిగింది.

రైతుల కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని అందుకే రైతుల కోసం కందుల గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది. రూ.8000 ధర కలిపించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించు కొని తమ నాణ్యమైన పంటను అమ్మకం జరపాలని చెప్పారు.

# బోటిక్ సెంటర్‌ను ప్రారంభించిన లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ శోభ



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** గురువారం లక్కిరెడ్డిపల్లి ఎక్సేంజ్ కార్యాలయం దగ్గర బోటిక్ సెంటర్‌ను లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్, లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శోభ మాట్లాడుతూ ప్రతి మహిళ కూడా తనకు నచ్చిన రంగం ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కాంటాక్ట్ రాజు కావలి ఆంజనేయులు విశ్వం తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల దీక్షలు

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు దీక్ష చేపట్టారు.ఎన్ఎంయూ అధ్యక్షులు కార్యదర్శులు అని విభాగాల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గుత్తి ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు దీక్ష చేపట్టారు. ఎన్ఎంయూ అధ్యక్ష కార్యదర్శులు అంజి, ఎన్వీ రాము డు, గ్యారేజీ సెక్రటరీ గౌడ్ మాట్లాడారు. ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో కార్మికులకు పదోన్నతులు కల్పించాల న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నేడు మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం

## - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ఈనెల 23 వ తేదీ శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణం లోని మంత్రిక్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రివర్యుల ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి రాయచోటి నియో జకవర్గంలోని అన్ని



మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మండల ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు, ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు...

# కేజీబీవీలో బాల్య వివాహం నిషేధం

## - బాలల హక్కులపై అవగాహన



**కనేకల్- సూర్య వాస్తవం:** బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కనేకల్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారిని ఆదేశాల మేరకు, అరుణ సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల లైంగిక వేధింపుల నిరోధక చట్టం, బాలల హక్కులు, మహిళా చట్టాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలు, చట్టపరమైన శిక్షలను వక్తలు వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి సూపర్వైజర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ్ పిల్లల లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రాముఖ్యతను వివరించి, పిల్లల రక్షణకు ఈ చట్టం కీలకమని తెలిపారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్?లైన్ 181, చైల్డ్ పోలీస్ హెల్ప్‌లైన్ 100 వంటి అత్యవసర సేవలపై అవగాహన కల్పించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ మంజుల మహిళలు, బాలికలకు అందుతున్న రక్షణ, న్యాయ సహాయ సేవలను వివరించారు.ఔట్రీచ్ వర్కర్ రమాదేవి నిర్వహించిన ఆటలు, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ మంజుల, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, కేజీబీవీ స్టాఫ్ పాల్గొన్నారు. ఎంఈఓ లక్ష్మన్న ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# ఘనంగా అంచల శాశంక్ జన్మదిన వేడుకలు



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు సమక్షంలో రాయచోటి పట్టణం రాజుల కాలని వాస్తవ్యులు అంచల శివప్రసాద్ కుమారుడు అంచల శాశంక్ జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి.

**వేదిక:** రాయచోటి టీడీపీ కార్యాలయం (గాలివీడు రోడ్డు)

ఈ సందర్భంగా అంచల శివప్రసాద్ కుమారుడు అంచల శాశంక్ తన అభిమాన నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.ప్రసాద్ బాబు స్వయంగా శాశంక్‌కి కేక్ తినిపించి, శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )